రోడ్ల మరమ్మతుకు మోక్షమెన్నడు?

- సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో గుంతలమయం, కంకరతేలిన వైనం
- గత వర్షాకాలంలో వరదలకు దెబ్బతిన్న రోడ్లు
- టెండర్లు పూర్తయినా.. పనులు ప్రారంభించని అధికారులు



సారంగాపూర్-పోతారం-బట్టపల్లి గ్రామాల మధ్య రోడ్డు దుస్థితి

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. వచ్చే వర్షాకాలంలో రోడ్లకు కనీస మరమ్మతు చేయకపోతే రానున్న రోజుల్లో ఈ రోడ్లపై ప్రయాణం నరకంగా మారుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీప్రాంతం కావడంతో ఆయా గ్రామాల్లో ఎక్కువ మొత్తంలో గత ప్రభుత్వాలు సైతం తారు రోడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చాలా ఏళ్ల క్రితం ఈ రోడ్లకు మరమ్మతు చేయకపోవడంతో రోడ్లు రాను రాను గుంతలు పడి, కంకర తేలి దయనీయంగా మారాయి.

రెండు మండలాల్లో రోడ్ల పొడవు 117 కిలోమీటర్లు..

సారంగాపూర్ మండలంలో మొత్తం 18 గ్రామాలు ఉండగా, బీర్‌పూర్ మండలంలో 15 గ్రామాలు ఉన్నాయి. రెండు మండలాల్లో మొత్తం ఆర్ అండ్‌బీ రోడ్ల సంఖ్య 22. రెండు మండలాల్లోని ఆర్‌అండ్‌బీ రోడ్ల పొడవు 117.29 కిలోమీటర్లు. ఇందులో 44.02 కిలోమీటర్ల పొడవు రోడ్లకు కొన్నింటికి మరమ్మతు పూర్తి కాగా, మరికొన్ని కొన్ని రోడ్లకు నిధులు మంజూరై పనులు ప్రారంభించాల్సి ఉంది. ఇంకా 73.27 కిలోమీటర్ల రోడ్లకు రెన్యువల్ బీటీ, మరమ్మతు చేయడానికి నిధులు మంజూరు కావాల్సి ఉంది.

టెండర్లు పూర్తయిన రోడ్లు..

కమ్మునూర్-మంగేళ గ్రామాల మధ్య 3కిలోమీటర్ల రోడ్డు మరమ్మతుకు రూ.1.85కోట్లు మంజూరై, టెండరు పనులు పూర్తయ్యాయి.

బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం నుంచి లంబాడి తండా మీదుగా పీఆర్ రోడ్డు వరకు 2.76 కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.60కోట్లు మంజూరయ్యాయి. టెండరు ప్రక్రియ పూర్తయింది. పనులు ప్రారంభించాల్సి ఉంది.

కోనాపూర్ నుంచి నాగునూర్, లచ్చక్కపేట వరకు 4 కిలోమీటర్ల రోడ్డుతో పాటు, పెంబట్ల నుంచి గుల్లపేట రోడ్డు, గుల్లపేట-పొలాస రోడ్డు ఈ మూడు రోడ్లు 9.10 కిలోమీటర్ల పొడవుతో ఒక ప్యాకేజీ కింద 3.25 కోట్లు మంజూరై, టెండరు పనులు పూర్తి చేశారు. పనులు ప్రారంభించాల్సి ఉంది.

రేచపల్లి-తాట్లవాయి మధ్య 3 కిలోమీటర్లు, రేచపల్లి నుంచి పోతారం మీదుగా బట్టపల్లి వరకు 9.70 కిలోమీటర్ల రోడ్డుకు రూ.3.55 కోట్లు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తి చేశారు. పనులు మేలో ప్రారంభిస్తారని అధికారులు చెప్తున్నారు.

వంతెనలు నిర్మించాలి

బీర్‌పూర్ మండలంలో రోళ్లవాగు ప్రాజెక్టు తెగిపోవడంతో దాని దిగువన ఉన్న నర్సింహుల పల్లె-చెర్లపల్లి రోడ్డు, తుంగూర్-కండ్లపల్లి గ్రామాల మధ్య రోడ్డు కొట్టుకుపోయింది. తాత్కాలికంగా మరమ్మతు చేసినా, పూర్తిస్థాయి మరమ్మతు చేసి వాటికి వంతెనలు నిర్మించాల్సి ఉంది. లేకపోతే వచ్చే వర్షాకాలం నాటికి ఆయా గ్రామాల ప్రజలు మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

మేలో పనులు ప్రారంభిస్తాం



టెండర్లు పూర్తి చేసిన రోడ్లకు మే నెలలో పనులు ప్రారంభిస్తాం. ఇంకా చాలా రోడ్లు వర్షాలకు దెబ్బతిన్నాయి. వీటి మరమ్మతుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం. – రాజశేఖర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

పంటల నష్టంపై అధికారుల పరిశీలన



సారంగాపూర్: రేచపల్లిలో అధికారుల సర్వే



ఇబ్రహీంపట్నంలో..



మల్లాపూర్: మామిడితోట పరిశీలనలో అధికారి

సారంగాపూర్: మామిడి తోటలకు జరిగిన నష్టంపై శుక్రవారం అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో సర్వే చేపట్టారు. ఉద్యానవనశాఖలో కేవలం ముగ్గురు విస్తీర్ణాధికారులు ఉండడంతో, మండలంలో సర్వే బాధ్యతను కలెక్టర్ యాస్మిన్‌బాషా సూచన మేరకు జిల్లా వ్యవసాయశాఖ అధికారుల ఆదేశాలతో సారంగాపూర్ వ్యవసాయాధికారి తిరుపతినాయక్, ఏఈవో వెంకటేశ్‌కు అప్పగించారు. ఇందులో భాగంగా వ్యవసాయాధికారి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. ప్రాథమిక సర్వే పూర్తయిందని, నష్టం అంచనాలను ప్రభుత్వానికి అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

మల్లాపూర్ మండలంలో..

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఈదురుగాలులు అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 25 ఎకరాల్లో వరి, 681 ఎకరాల్లో నువ్వు, 2,523 ఎకరాల్లో మామిడితోటలు దెబ్బతిన్నాయని, ప్రాథమిక నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ఏఈవోలు గజానంద్, సంధ్య, సాయిప్రియ, వంశీ, సర్పంచ్‌లు భూక్య గోవింద్‌నాయక్, మైదాసు శ్రీనివాస్, కుందేల్ల నర్సయ్య, ఎంపీటీసీలు ఆకుతోట రాజేశ్, ఏనుగు రాంరెడ్డి, రైతులు తోట శ్రీనివాస్, సురేశ్, లక్ష్మణ్, జలందర్, సాదుల్లా, రాజేందర్ పాల్గొన్నారు.

ఈదురుగాలులతో పంటకు నష్టం

మెట్‌పల్లి: పట్టణంతో పాటు మండలంలో గురువారం రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గాలుల తాకిడికి పట్టణంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలవాలాయి. అప్రమత్తమైన అధికారులు స్తంభాలను తొలగించి సరఫరాను పునరుద్ధరించారు. అలాగే పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేలపాలయ్యాయి. నువ్వుల పంట కూడా నేలవాలింది. సుమారు 740 ఎకరాల్లో మామిడి, 200 ఎకరాల్లో నువ్వుల పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారులు అంచనా వేశారు.

ఇబ్రహీంపట్నం మండలంలో..

ఇబ్రహీంపట్నం: మండలంలో గురువారం భారీ ఈదురుగాలులు వర్షానికి మామిడికాయలు రాలగా.. నువ్వుల పంటలు నేలవాలాయి. కాగా శుక్రవారం మండల వ్యవసాయ అధికారి దీపిక, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత మామిడి తోటలలో రాలిన మామిడి కాయలను, నేలవాలిన నువ్వుల పంటను పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ మండలంలో 1250 ఎకరాల్లో నువ్వుల పంట వేయగా ఈదురుగాలులకు 375 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఏఈవో నరేశ్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ తిమ్మణి రాములు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ జిల్లాల పవన్, రైతుబంధు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ నేమూరి సత్యనారాయణ, నాయకులు జగన్‌రావు ఉన్నారు.

బుగ్గారం మండలంలో..

బుగ్గారం: మండలంలో సుమారుగా 70శాతం మామిడికాయలు నేలరాలినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని సుమారు 220 ఎకరాల్లో గల మామిడి తోటలకు నష్టం జరిగింది. అలాగే వరి, మొక్కజొన్న, నువ్వు పంటలు సైతం నేలవాలాయి. వివిధ ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు ప్రాథమిక నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు అందించారు. డీఏవో రాంచంద్రం, సర్పంచ్ కోల రాజు, తాండ్ర సత్యనారాయణ, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళారులకు విక్రయించి నష్టపోవద్దు



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సాయిరెడ్డి

మెట్‌పల్లి: ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని ఎంపీపీ మారు సాయిరెడ్డి కోరారు. ఈ మేరకు మండలంలోని జగ్గాసాగర్, రాంలచ్చక్కపేట, విట్టంపేట, కేసీఆర్ తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ నవీన్‌రెడ్డితో పాటు సర్పంచ్‌లు బద్దం సుగుణ, ఆకుల రాజిరెడ్డి పాల్గొన్నారు. అలాగే మెట్‌చిట్టాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ భీమేశ్వర్ ఉన్నారు.

క్రీడాప్రాంగణం బోర్డు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

కొడిమ్యాల: తమ గ్రామానికి చెందిన రెవెన్యూ శివారులో క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేసిన డబ్బు తిమ్మయపల్లి సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాచుపల్లి సర్పంచ్ అంబటి లత ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం మండల తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. నాచుపల్లి రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 197లో డబ్బు తిమ్మయపల్లి గ్రామీణ క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేశారని, బోర్డును తొలగించాలని సంబంధిత సర్పంచ్, కార్యదర్శులకు సూచించాం. రెండు రోజుల్లో తొలగిస్తామని పేర్కొని, నెలరోజులైనా తొలగించలేదని ఫిర్యాదులో వివరించారు. సర్పంచ్ , కార్యదర్శి స్పందించకపోవడంతో నెలరోజుల తర్వాత తామే బోర్డును తొలగించామని పేర్కొన్నారు. నాచుపల్లి గ్రామ రెవెన్యూ శివారులో బోర్డును పెట్టినందుకు డబ్బు తిమ్మయ్యపల్లి సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కొడిమ్యాల సింగిల్‌విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, నాచుపల్లి పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలి

ఇబ్రహీంపట్నం : రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని ఇప్కో జిల్లా మేనేజర్ శ్రీధర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలోని పశువైద్యశాల వద్ద ఇప్కో సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. సింగిల్‌విండో వైస్‌చైర్మన్ జిల్లాల పవన్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఎలిసె రాజు, రైతులు నేమూరి సత్యనారాయణ, గుజ్జుల నర్సరెడ్డి, రెబ్బటి రాజేందర్, ఐలాపురం భూమారెడ్డి, ముక్కెర శ్రీను, బక్కి నరేశ్, జవ్వాజి రాకేశ్, వేణు పాల్గొన్నారు.

నందగిరిలో పాఠశాల వార్షికోత్సవం

పెగడపల్లి: మండలంలోని నందగిరి తెనుగువాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ గంగాధర్, సర్పంచ్ రాకేశ్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజు, హెచ్‌ఎం వెంకటేశం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు పార్టీ

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఎంఈవో ఆనందరావు, సర్పంచ్ కూన సులోచన, ఎస్‌ఎంసీ చైర్మన్ గడ్డం చిన్నారెడ్డి, హెచ్‌ఎం విష్ణు, సాయిదివ్య పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహణ అభినందనీయం



నేత్రవైద్య శిబిరంలో పాల్గొన్న చైర్మన్ హన్మండ్లు

రాయికల్: రాయికల్‌లో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్‌మోర హన్మండ్లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాయికల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో చేపట్టిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రీజియన్ చైర్మన్ ఉషాకిరణ్, లయన్ డాక్టర్ దిలీప్‌రావు, డీసీలు మ్యాకల రమేశ్, బత్తిని భూమయ్య, అధ్యక్షుడు ఎద్దండి దివాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రంజిత్, కోశాధికారి నరేశ్, లయన్స్‌క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కట్ల నర్సయ్య, నవీన్, శ్రీకాంత్, ప్రవీణ్, వాసం స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ ఇవ్వాలి



గ్రాడ్యుయేషన్ కార్నివాల్‌లో నరేందర్‌రెడ్డి

జగిత్యాల: తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ ఇప్పించాలని అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం కృష్ణానగర్‌లో గల అల్ఫోర్స్ టెక్నోస్కూల్‌లో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్నివాల్ నిర్వహించారు.

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

రాయికల్: ఎమ్మెల్యే నిధుల ద్వారా కల్వర్టు మరమ్మతు పనులకు రూ.8.50 లక్షలు మంజూరు కాగా శుక్రవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ చింతలపల్లి స్వప్న, ఎంపీటీసీ దొంతి నాగరాజు, ఉపసర్పంచ్ బొంగురాజు, వార్డు సభ్యులు అంజయ్య, పోశాలు, రాజేందర్, ఉడుత నందయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో రూ.50లక్షలతో చేపడుతున్న పలు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కూతురు పద్మ, మల్లికార్జున్, రాజేశ్, రాంకుమార్, అనిల్, నవీన్, ధర్మరాజు పాల్గొన్నారు.

ఈద్గా పరిశీలన..

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈద్గా వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

జగిత్యాల: సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 33మంది లబ్ధిదారులకు రూ.10.50లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో ఇప్పటివరకు 7వేల మందికి పైగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మెట్‌పల్లి: మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. బహిరంగ మార్కెట్‌లో కొన్నిరోజుల క్రితం క్వింటాల్‌కు రూ.2200 ధర చెల్లించిన వ్యాపారులు ప్రస్తుతం రూ.1850 వరకు చెల్లిస్తున్నారన్నారు. దీంతో రైతులకు నష్టం జరుగుతోందని, ప్రభుత్వం వెంటనే కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. అలాగే గురువారం రాత్రి ఈదురుగాలులకు మామిడి, నువ్వుల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డితో పాటు గంగోని క్రాంతి, పిడుగు తిరుపతిరెడ్డి, అందె మారుతి, రాంప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం విక్రయించాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

జగిత్యాలరూరల్: ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కల రాధ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని చల్‌గల్, అంతర్గాం, నర్సింగాపూర్, ధర్మారం, వెల్దుర్తిలో కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్‌లు గంగనర్సు, నారాయణ, సరోజన, ప్రవీణ్, ఎంపీటీసీలు శ్రీనివాస్, మహేశ్, ఏపీఎం గంగాధర్ పాల్గొన్నారు.

వెల్గటూర్: మండల కేంద్రంలో శుక్రవారం కోటిలింగాల, మొక్కట్రావుపేట, చెగ్యాం, ముత్తునూర్, గొడిశెలపేటలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెల్గటూర్ సహకార సంఘం అధ్యక్షుడు గోలి రత్నాకర్ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ కవిత, సంఘం వైస్‌చైర్మన్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని సిరికొండ, తక్కళ్లపెల్లి, బొమ్మెన, దూలూర్ గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్‌పర్సన్ గుండారపు సౌజన్య, వైస్‌చైర్మన్ సోమ దేవేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దాసరి గంగాధర్, వైస్‌చైర్మన్ శీలం మోహన్‌రెడ్డి, ఏపీఎం నరహరి పాల్గొన్నారు.

మల్యాల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో, మల్యాల మార్కెట్‌యార్డు, బల్వంతాపూర్, సర్వాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి, బోయినపల్లి మధుసూదన్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, సీఈవో గోవర్ధన్, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని సూరంపేట, గంగారం తండా, కోనాపూర్ గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ మెన్నేని స్వర్ణలత, జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి కృష్ణారావు ప్రారంభించారు. వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, సింగల్‌విండో చైర్మన్ పోలు రాజేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు అంకం రాజేశం, సర్పంచులు బొజ్జ నాయక్, స్వామిరెడ్డి, ఎంపీటీసీ సుజాత పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో తుంగూర్, మోతీనగర్, చర్లపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు ప్రారంభించారు. ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ గర్షకుర్తి శిల్ప, సీఈవో తిరుపతి పాల్గొన్నారు.

పెగడపల్లి మండలంలో..

పెగడపల్లి: మండలంలోని నంచర్ల పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో నంచర్ల, కీచులాటపల్లి, దీకొండ, రామ్‌నగర్, ఎల్లాపూర్, ఐకేపీ ఆధ్వర్యంలో నర్సింహునిపేట, రాజరాంపల్లి, రామబద్రునిపల్లి, ల్యాగలమర్రి, రాములపల్లి, బతికెపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఎంపీపీ శోభ, ఏఎంసీ చైర్మన్ నిర్మల ప్రారంభించారు. విండోచైర్మన్ వేణుగోపాల్, సర్పంచ్‌లు మహేందర్‌రెడ్డి, సత్తమ్మ, స్వప్న, రాజేశ్వర్‌రావు, వనజ, బాబుస్వామి, గంగాభవానీ, అంజమ్మ, భాగ్యలక్ష్మి, శోభారాణి, ఎంపీటీసీలు అంజయ్య, రవి, రజిత, అనసూర్య, ఆర్బీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఆంజనేయులు, ఉపసర్పంచులు రాజశేఖర్, తిరుపతి, గంగాధర్, చంద్రారెడ్డి, రవి, ఏపీఎం సమత, సీఈవో మధూకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి

సారంగాపూర్: తమ ఉద్యోగాలను ప్రభుత్వం రెగ్యులర్ చేసేలా కృషిచేయాలని బీర్‌పూర్ మండల పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం వివిధ హోదాల్లో ఉన్న వారికి వినతిపత్రాలు అందజేశారు. ఎంపీపీ మసర్తి రమేశ్, జెడ్పీటీసీ పాత పద్మ, ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు కొల్ముల రమణకు వినతిపత్రాలు అందించారు.

✦ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

సారంగాపూర్: సారంగాపూర్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లతకు వినతిపత్రం అందించారు.

✦ పలువురిపై కేసు నమోదు

సారంగాపూర్: మండలంలోని పెంబట్లకు చెందిన తల్లీ, కొడుకులపై దాడికి పాల్పడిన వారిపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మనోహర్‌రావు కథనం ప్రకారం పెంబట్లకు చెందిన మొగ్గలి గణేశ్ ఇంట్లో ఉండగా జగిత్యాలరూరల్ మండలం హైదర్‌పల్లికి చెందిన సోమిశెట్టి శేఖర్‌తో పాటు మరికొంత మంది గణేశ్ ఇంటికి వచ్చి పాత పగలు మనసులో పెట్టుకుని దాడి చేశారు. అడ్డు వచ్చిన గణేశ్ తల్లి లక్ష్మిపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శేఖర్‌తో పాటు, మరికొంత మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

✦ ఆర్టీసీ కార్మికులకు వాటర్ ఫ్రిజ్

జగిత్యాల: ఆర్టీసీ కార్మికులకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వాటర్ ఫ్రిజ్ అందించగా ఆర్టీసీ డీఎం వెంకటనర్సప్ప ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను గుర్తించి వాటర్ ఫ్రిజ్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

✦ ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభలు

పెగడపల్లి: మండలంలోని మూడు గ్రామాల్లో ఈజీఎస్ సామాజిక తనిఖీ, సోషల్ ఆడిట్ గ్రామసభలు ప్రత్యేక అధికారుల సమక్షంలో శుక్రవారం జరిగాయి. మండలంలోని పెగడపల్లి, నందగిరి, అయితిపల్లి గ్రామాల్లో జరిగిన పనులను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన సిబ్బంది సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించారు. అట్టి పనుల వివరాలు, కూలీల వేతనాల చెల్లింపు వివరాలను తనిఖీ అధికారులు వెల్లడించారు. డిప్యూటీ తహసీల్దార్, శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీనివాస్, సర్పంచులు శ్రీనివాస్, రాకేశ్, కొండయ్య, ఎంపీటీసీలు జమున, గంగాధర్, ఏపీవో వేణు పాల్గొన్నారు.

క్లుప్తంగా

లలిత సహస్రనామ పారాయణం



పారాయణంలో పాల్గొన్న మహిళలు

జగిత్యాల: లలితమాత ఆలయంలో వైశాఖమాస శుక్రవారం పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున సహస్ర నామ పారాయణం చేశారు. లోక కల్యాణార్థం సామూహిక పూజలు, సౌందర్యలహరి పారాయణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఫౌండర్ చైర్మన్ స్వరూప, మానస, తొటు రాంచంద్రం పాల్గొన్నారు.

వైభవంగా బాలల కళోత్సవ్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో బాలల కళోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జానపద నృత్యాలు, అమ్మవారి నృత్యాలు, శివతాండవం, కిచెన్ డ్యాన్స్ ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు, మౌనికరావు, అజిత్‌రావు, సుమన్‌రావు, రజితరావు పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు పంపిణీ



కానుకలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

బుగ్గారం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ముస్లింలకు జెడ్పీటీసీ బాదినేని రాజేందర్ రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఫారుక్, వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాడిపెల్లి మహేశ్, ఎంపీడీవో తిరుపతి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి



మామిడి తోటను పరిశీలిస్తున్న నాయకులు

పెగడపల్లి: మండలంలో గురువారం రాత్రి వీచిన ఈదురుగాలులకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈదురుగాలులకు బతికపల్లిలో నష్టపోయిన మామిడితోటలు, వరిపంటలను బీజేపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు మల్లేశం, కిషోర్, రమేశ్, లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

అమర జవాన్లకు నివాళి



నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

రాయికల్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన జవాన్లకు శుక్రవారం రాత్రి రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో వివిధ యువజన సంఘాల సభ్యులు భరత మాత విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులి అర్పించారు. నాయకులు సోమిరెడ్డి సురేందర్, లక్కం రాజు, వెంకటేశ్, కృష్ణ, రాజిరెడ్డి, లింగారెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

మల్లాపూర్: ఈదురుగాలుల వర్షానికి పంటనష్టపోయిన బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. నష్టపోయిన రైతులందరికీ వెంటనే పరిహారం చెల్లించాలని, లేకపోతే బాధిత రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు నవీన్‌రెడ్డి, రాజరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.